# మోడల్ పేపర్

## సర్వ శిక్షా అభియాన్ - ఆంధ్రప్రదేశ్

## సంగ్రహణాత్మక మదింపు - I - 6వ తరగతి

## నమూనా ప్రశ్నాపత్రము - 2014-15 - సాంఘిక శాస్త్రము

విద్యార్థిపేరు : ........................................................................................ సమయం : 2.30 గం.

రోలు నెం. : ................................................................................................. మార్కులు : 100

| విద్యా ప్రమాణాలు | విషయావగాహన | పాఠ్యాంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం | సమాచార నైపుణ్యాలు | సమకాలీన అంశాలపై ప్రతిస్పందన - ప్రశ్నించడం | పట నైపుణ్యాలు | ప్రశంస, సున్నితత్వం | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1-23 | 24 | 25,26 | 27 | 28,29 | 30 | 30 |
| కేటాయించిన మార్కులు | 40 | 10 | 15 | 10 | 15 | 10 | 100 |
| పొందిన మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

**I. విషయావగాహన (40 మార్కులు)**

**ఎ) క్రింది ప్రశ్నలలో ఏవైనా రెంటికి జవాబులు రాయండి. 2×10=20 మార్కులు**

1. నాటి మహా జనపదాల కాలంలో గ్రామనిర్వహణకు, నేటి గ్రామాల నిర్వహణకు గల తేడాలను తెలపండి.

2. సలకం చెరువు, పెనమకూరులలోని పంటల రీతులలో గల పోలికలు భేదాలను వివరించండి.

3. పంచాయితీ తీర్పులలో అన్నిసార్లు గిరిజనులకు న్యాయమే జరుగుతుందా? న్యాయం జరగలేదని భావిస్తే వారికి గల ప్రత్యామ్నాయాలు ఏమిటి?

4. వడ్డీ వ్యాపారుల దగ్గర ఋణం పొందడం వల్ల రైతులకు ఎదురయ్యే ఇబ్బందులను వివరించండి.

బి) ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులివ్వండి. **2×5=10 మార్కులు**

5. నిప్పును కనుక్కోవడంతో ఆదిమానవుల జీవితంలో ఎటువంటి మార్పు చోటు చేసుకున్నది?

6. సూర్యుడు ఎల్లప్పుడూ తూర్పున ఉదయించినట్లే కనిపిస్తాడు. కారణాన్ని వివరించండి.

7. మాన చిత్రాల తయారీలో చిహ్నాల ప్రాముఖ్యతను వివరించండి.

8. మైదాన ప్రాంతంలో పేదవాళ్ళు, భూమి లేనివాళ్ళు జీవనోపాధిని ఏ విధంగా పొందుతున్నారు?

**సి) అన్ని ప్రశ్నలకు జవాబులివ్వండి. 5×1=5 మార్కులు**

9. మూడు ప్రధాన భూస్వరూపాల పేర్లు రాయండి.

10. భారతదేశం ఏ ఖండంలో ఉంది?

11. అక్షాంశాలలో పొడవైనది ఏది?

12. సంచార జీవనం అంటే ఏమిటి?

13. కృష్ణానది పై నిర్మించిన రెండు పెద్ద ఆనకట్టలు ఏవి?

**డి) సరైన జవాబును గుర్తించండి. 10×½=5 మార్కులు**

14. 'అర్థశాస్త్రము' అను గ్రంథరచయిత ( )

ఎ) కౌటిల్యుడు బి) పురుషోత్తం సి) అశోకుడు డి) మెగస్తనీస్

15. 'పంచ్' అనగా ( )

ఎ) వివాదం బి) పంచాయితీ సి) సమస్య డి) పరిష్కారం

16. దేనిని కనుక్కోవడంతో ఆదిమానవుల జీవితంలో గొప్ప మార్పు చోటు చేసుకున్నది ( )

ఎ) నిప్పు బి) సెల్‌ఫోను సి) ఆహారం డి) వస్త్రం

17. గ్రీనిచ్ రేఖాంశాన్నే ..... అని కూడా అంటారు ( )

ఎ) $0^0$ రేఖాంశము బి) దినరేఖ

సి) గ్రిడ్ డి) భూమధ్యరేఖ

18. అతి పెద్ద మహాసముద్రము ( )

ఎ) హిందూ మహాసముద్రం బి) పసిఫిక్ సి) అట్లాంటిక్ డి) ఆర్కిటిక్

19. బలమైన రాజ్యము ( )

ఎ) చేర బి) అంగ సి) మగధ డి) మత్స్య

20. ఆదిమానవులు రవాణా కోసం వినియోగించిన జంతువు ( )

ఎ) కుక్క బి) జింక సి) గాడిద డి) గుర్రం

21. చిరుధాన్యం కానిది ( )

ఎ) రాగి బి) గోధుమ సి) కొర్ర డి) సజ్జ

22. 'భూమి' నమూనా ( )

ఎ) మానచిత్రం బి) గ్లోబు సి) గ్రహమండలం డి) పాలపుంత

23. ఆంధ్రప్రదేశ్ లో ప్రధాన ఆహారపంట ( )

ఎ) గోధుమ బి) వరి సి) చెరకు డి) మొక్కజొన్న

## II. ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం. 10 మార్కులు

**24. ఏదైనా ఒక దానికి జవాబు రాయండి. 1 × 10 = 10 మార్కులు**

| |
|---|
| డెల్టా : నది సముద్రంలో కలిసే ముందు చిన్నచిన్న పాయలుగా విడిపోతుంది. ఈ పాయల మధ్యభాగంలో త్రిభుజాకారపు డెల్టాలు ఏర్పడతాయి. వరదలతో కొట్టుకు వచ్చే ఒండ్రుమేటలుగా ఏర్పడుతుంది. అందువల్ల ఇక్కడి భూములు చాలా సారవంతంగా ఉంటాయి. |

'డెల్టాప్రాంతాలు వ్యవసాయానికి అత్యంత అనుకూలమైనవి' వ్యాఖ్యానించండి.

(లేదా)

| |
|---|
| వృత్తి పనివారు తయారుచేసిన వస్తువులు కొని వాటిని గృహపతులకు ఎక్కువ లాభానికి వ్యాపారస్తులు అమ్మేవారు. వీరు వివిధ దేశాలలో ప్రత్యేకంగా లభించే వస్తువులను తీసుకువచ్చి ఆయా జనపదాల్లో అమ్మేవారు. వ్యాపార నిమిత్తం పరివారంతో పాటు ఎద్దులు, బళ్ళు, గాడిదలు, ఒంటెలతో వారాలు, నెలల పాటు నదులు, మైదానాలు, కొండలు, మహా ఎడారుల్లో సైతం ప్రయాణించేవారు. తమకొచ్చిన లాభాలతో పెద్ద పెద్ద భవంతుల్లో మహా విలాసవంతమైన జీవితం గడిపేవారు. |

'మహాజన పదాల కాలం నాటికి, ఈనాటికి వ్యాపారంలో చాలా మార్పులు చోటు చేసుకున్నాయి'. – వ్యాఖ్యానించండి.

## III. సమాచార నైపుణ్యాలు (15 మార్కులు)

**25. మీ గ్రామం లేదా పట్టణానికి సంబంధించిన సమాచారంతో క్రింది పట్టికను నింపండి.**

**5×2=10 మార్కులు**

| క్ర.సం. | అంశము | గ్రామం / పట్టణం |
|---|---|---|
| 1 | నేల రకము | |
| 2 | నీటి లభ్యత | |
| 3 | పంటలు | |
| 4 | మార్కెట్లు | |
| 5 | వృత్తులు | |

**26. శాతవాహనుల కాలం నాటి శిలాశాసనంగా భావించబడుతున్న దీనిని చదవండి. క్రింది ప్రశ్నలకు జవాబులివ్వండి.** **5×1=5 మార్కులు**

శాతవాహనుల రాజు శ్రీపులోమావి 8వ సంవత్సరం పాలనలో అతడి మహాసేనాధిపతి స్కందనాగ జనపదంలోని శాతవాహన జిల్లాలో, కుమారదత్త అధిపతిగా ఉన్న వేపుర గ్రామంలో కాంత తెగకి చెందిన సమ్మ అనే గహపతి ఈ చెరువును తవ్వించాడు.

1. పై శిలాశాసనం ఎవరి కాలం నాటిది?

2. వేపుర గ్రామంలో ఏ తెగ నివసించేది?

3. ఆ తెగకు అధిపతి ఎవరు?

4. 'వేపుర' గ్రామం ఉన్న జనపదానికి ఎవరు నాయకత్వం వహిస్తున్నారు?

5. 'గహపతి సమ్మ' చెరువును ఏ ప్రయోజనాల కోసం తవ్వించి ఉండవచ్చు?

**IV. సమకాలీన సామాజిక అంశాలపై ప్రతిస్పందన - ప్రశ్నించడం (10 మార్కులు)**

**ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు ఇవ్వండి. 10×1=10 మార్కులు**

27. ప్రస్తుతం ప్రభుత్వం అనేక పన్నులను వసూలు చేస్తోంది. మహాజనపదాల కాలం నాటికీ, నేటికీ పన్నుల విధానంలో గల తేడాలు వివరించండి.

(లేదా)

మన రాష్ట్రంలో రైతుల పరిస్థితులను మెరుగుపరచడానికి కొన్ని సూచనలను రాయండి.

**V. పటనైపుణ్యాలు (10 మార్కులు)**

28. మీ పాఠశాల చిత్తు పటాన్ని గీయండి.

29. ఇవ్వబడిన ప్రపంచపటంలో కింది వానిని గుర్తించండి. 5×1=5 మార్కులు

1) ఆఫ్రికా 2) ఉత్తర అమెరికా 3) ఆసియా 4) పసిఫిక్ మహాసముద్రం

5) అట్లాంటిక్ మహాసముద్రం




**VI. ప్రశంస, సున్నితత్వము (10 మార్కులు)**

**ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు ఇవ్వండి.**

30. అశోకుడు విశిష్ట పాలకుడని ఏవిధంగా చెప్పవచ్చు?

(లేదా)

ఆదిమానవుల 'సమజీవనము' ను ప్రశంసించండి.